సిపిఐ(ఎం-ఎల్) కేంద్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు, గొప్ప ప్రజా నాయకులు అఖిలభారత ఖేత్ మజ్దూర్ కిసాన్ సభ (ఏఐకెఎంకెఎస్) కేంద్ర కార్యవర్గసభ్యులు

కామ్రేడ్స్ కొప్పుల కోటయ్య, ఖుదన్ మల్లిక్‌లకు విప్లవ జోహార్లు

సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటిసభ్యులు, పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, ఏఐకెఎమ్‌కెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు, రైతుకూలీ సంఘం(ఆం.ప్ర.) రాష్ట్రకార్యదర్శి కామ్రేడ్ కోటయ్య (కొప్పుల మోహనరెడ్డి) 1-12-17 తెల్లవారుఝామున విజయవాడ, కృష్ణలంకలోని తన స్వగృహంలో గుండెనొప్పితో హటాత్తుగా మరణించారు. 80 సంవత్సరాల తన జీవితకాలంలో 7 దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమ జీవితం ఆయన విశిష్టత.

నాటి నల్గొండజిల్లా - రామన్నపేట తాలూకా, నేటి ఆత్మకూరు మండలంలోని పుల్లాయ గూడెంలో కా॥ కోటయ్య 1938 సం॥లో జన్మించారు. ఫ్యూడల్ దొరలకు, నిజాం పరిపాలనకూ వ్యతిరేకంగా వీరోచితంగా సాగిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో కా॥ కోటయ్య తండ్రి నర్సింహారెడ్డి గెరిల్లా యోధునిగా పాల్గొని పోరాడారు. ఆ కాలంలో అతిపిన్న వయసులోనే కా॥ కోటయ్య గ్రామంలోని బాలసంఘం సభ్యునిగా పోరాటానికి తమ వంతు సహాయ సహకారాలను చురుకుగా అందించారు.

విద్యాభ్యాసం ముగిసిన అనంతరం కా॥ కోటయ్య కొద్దికాలం ప్రాథమిక ఉపాధ్యాయునిగా పనిచేసినా, కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం కారణంగా ఆయనను ఆ ఉద్యోగాన్నుండి తొలగించారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత విబేధాల సందర్భంలో - తెలంగాణా రైతాంగ సాయుధపోరాట నాయకుడు కామ్రేడ్ నంద్యాల శ్రీనివాసరెడ్డి మార్గదర్శకత్వంలో-మార్క్సిస్టుపార్టీ రాజకీయాలవైపు కా॥ కోటయ్య మొగ్గారు. ఆ కాలంలో హైదరాబాద్‌లో ఆర్టీసీ కండక్టరుగా పనిచేస్తూనే కార్మికోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. పార్టీపై నిర్బంధకాలంలో, పార్టీ రాష్ట్ర సెంటర్ బాధ్యతలు చూస్తున్న కా॥ నండూరి ప్రసాదరావుగారి కొరియర్‌గా 1965లో కా॥ కోటయ్య విజయవాడ వచ్చారు. 1964లోనే విజయవాడ - కృష్ణలంక 'హోటల్ సత్యం'గారి కుమార్తె

సిపిఐ(ఎం-ఎల్) కేంద్ర కంట్రోల్ కమీషన్‌సభ్యులు, నాయకులు కామ్రేడ్ ఖుదన్ మల్లిక్ 29-11-2017న పశ్చిమబెంగాల్ సిలిగురిలోని ఉత్తరబెంగాల్ మెడికల్‌కాలేజీ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొంటూ గుండెపోటుతో మరణించారు. 90 సంవత్సరాలపైబడిన కామ్రేడ్ మల్లిక్ నక్సల్‌బరీ పోరాట నిర్మాతలలో ఒకరు. 1949-50లలో కమ్యూనిస్టు భావజాలాన్ని స్వీకరించి కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో, రైతుసంఘాలలో పనిచేశారు. ముఖ్యంగా కామ్రేడ్స్ కానూసన్యాల్, జంగల్ సంథాల్, ఖోకన్ మజుందార్‌ల సహచరుడుగా నక్సల్‌బరీ ఉద్యమ నిర్మాణంలో కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. 1967 మే 25న నక్సల్‌బరీలో జరిగిన పోరాటంలో 9 మంది మహిళలను, ఇద్దరు పిల్లల్ని నాటి బెంగాల్ ప్రభుత్వం కాల్చి చంపిన ఘటనలో ప్రజ్వలించిన నక్సల్‌బరి దేశమంతటికీ వేగుచుక్కగా నిలిచింది. అటువంటి పోరాటంలో కామ్రేడ్స్ కానూసన్యాల్, జంగల్ సంథాల్ కలిసి పనిచేశారు. నక్సల్‌బరీ ఉద్యమంపైనా, మొత్తం విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంపైనా నిర్బంధం తీవ్రమౌతున్న సమయంలో కామ్రేడ్ కానూసన్యాల్, జంగల్ సంథాల్, దీపక్ బిస్వాస్‌లతో కలిసి చైనా వెళ్ళిన నాయకులలో కా॥ ఖుదన్ మల్లిక్ కూడా ఒకరు. వీరంతా చైనాలో దాదాపు 3 నెలలు పర్యటించారు. మార్క్సిజాన్ని అధ్యయనంచేశారు. తిరిగివచ్చే సమయంలో వీరంతా కామ్రేడ్ మావోను కలిసారు. కా॥ ఖుదన్ మల్లిక్ ఆనాటి సంభాషణలను గుర్తుచేస్తూ కామ్రేడ్ మావో, మీ దేశంలో విప్లవోద్యమాన్ని మీరే నిర్వహించుకోవాలని చెప్పారని చెప్పేవారు.

ధనలక్ష్మిని వివాహం చేసుకొని ఉండటంతో, విజయవాడ కేంద్రంగా ఆయన తన ఉద్యమ కార్యక్రమాలు కొనసాగించారు.

విజయవాడలో యువజన నాయకుడిగా, కార్మికనాయకుడిగా, ముఖ్యంగా రిక్షా కార్మికుల నాయకుడిగా ఎన్నో ఆందోళనలు నిర్వహించారు. రిక్షా కార్మికుల, ఇతర పేదల నివాసస్థలాలకోసం గుణదల, అరుల్‌నగర్, మాచవరంలలో పేదల ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించారు. తాను బహిరంగంగా పనిచేసిన కాలంలో 1963-69, 1973-75 సం॥లలో జనశక్తి పత్రికను విస్తృతంగా శ్రేణులకు, ఉద్యమాభిమానులకు చేరవేశారు. సైకిల్‌కు రిక్షా టైరు వేయించి విజయవాడ నగరంలో ఆయన ఒక్కరే 500 పత్రికలను అందజేయటమేగాక, వారితో చర్చలు జరిపి వచ్చేవారంటే - ఎంతటి విస్తృతమైన, లోతైన కృషి జరిగిందో అర్థం చేసుకోవచ్చు.

నగ్జల్బరీ, శ్రీకాకుళ ఉద్యమాల తదనంతరకాలంలో కమ్యూనిస్టు విప్లవకారులపక్షం తీసుకొని కామ్రేడ్స్ టి.ఎన్, డి.వి.ల అనుచరుడిగా కా॥ కోటయ్య విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణకృషి సాగించారు. నిర్బంధ కాలంలో కీలకమైన పార్టీ డాక్యుమెంట్లను అచ్చు వేయించి, కార్యకర్తలకు అందజేసి, శ్రేణులను సమాయత్తం చేయటంలో తీవ్రంగా శ్రమించారు. 1969 ఏప్రియల్‌లో అట్లప్రగడలో జరిగిన పార్టీ సదస్సుకు కా॥ కోటయ్య ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ తర్వాత పెరిగిన నిర్బంధ వాతావరణంలో కా॥ కోటయ్యను అరెస్టుచేసి, ఆయుధాలు కలిగివున్నాడనే నేరారోపణతో మధిర, ఖమ్మంజిల్లాలోని వివిధ పోలీసు క్యాంపులకు తిప్పి, తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. మధిర కేసుతోపాటు అప్పటికే అరెస్టుచేసిన అగ్రనాయకులతో కలిపి నాగిరెడ్డి కుట్రకేసులో 17వ ముద్దాయిగా చేర్చి కా॥ కోటయ్యను సికిందరాబాద్ జైలుకు తరలించారు. జైలులో ఒకప్రక్క అధ్యయనం సాగిస్తూనే, నాడు పార్టీపై, నాయకత్వంపై జరుగుతున్న నిందా ప్రచారాన్ని తిప్పికొట్టడంలో నాయకులకు ఒక కవచంలా అండగా నిలిచారు.

నక్సల్‌బరీ పోరాట అనంతరం విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన ఒడుదుడుకులన్నింటిలో కామ్రేడ్ ఖుదన్ మల్లిక్ కా॥ కానూసన్యాల్ వెన్నంటే ఉన్నారు. 2005లో జరిగిన విప్లవశక్తుల ఐక్యతను ఆయన స్వాగతించారు.

కామ్రేడ్ కానూదా మరణం తర్వాత బెంగాల్ సి.పి.ఐ(ఎం-ఎల్) రాష్ట్రకమిటి సభ్యునిగా, డార్జిలింగ్ జిల్లా కమిటీ కార్యదర్శిగా, కా॥ కానూసన్యాల్ స్మారక వేదిక చైర్మన్‌గా కా॥ ఖుదన్ మల్లిక్ వ్యవహరించారు. గత సంవత్సరం జరిగిన అఖిలభారత పార్టీ మహాసభలో కేంద్రకమిటి సభ్యులుగా, కేంద్ర కంట్రోల్ కమీషన్ సభ్యులుగా ఎన్నికైనారు. ఇటీవల జరిగిన చిన్న ప్రమాదం వల్ల ఆసుపత్రిలో చేరిన ఆయన వయోభారం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు తోడై గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం మొత్తం పార్టీకి, ముఖ్యంగా బెంగాల్ కమిటీకి డార్జిలింగ్ జిల్లా కమిటీకి, టీ తోటల కార్మికుల, ఆదివాసీల, రైతాంగ ఉద్యమాలకు దుఃఖదాయకం. కా॥ ఖుదన్ మల్లిక్ యొక్క మడమతిప్పని వర్గ చైతన్యం, పోరాటతత్వం, నిబద్ధతలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలి.

కామ్రేడ్ ఖుదన్ మల్లిక్ అమర్‌రహే

౦౦౦౦

జైలు నుండి కండిషన్ బెయిల్‌పై బయటకురాగానే మరల విజయవాడలోని కార్మిక, ప్రజారాశులతో మమేకమై సమస్యలపై వారిని విస్తృతంగా కదిలించారు. నిడమానూరు షుగర్‌ఫ్యాక్టరీ కార్మికులసమ్మె ఆ సందర్భంగా పోలీసులను ప్రతిఘటించటం; గుండెమెడ, పాతూరు, గూడవల్లి దళితులకు అండగా సాగించిన పోరాటం; వాటి వెన్నంటి గూండాలను ప్రతిఘటించి సాగించిన గిరిపురం ఇళ్ళ స్థలాల పోరాటం; తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీ, మరియు ఇతర కంపెనీల కార్మికులకు అండగా నిలవటం; రైల్వే, ఆర్టీసీ కార్మికులకు సమరశీల మార్గదర్శకత్వం వహించటం వంటివన్నీ ఆయన పోరాటతత్వానికి మచ్చుతునకలు.

1975 అత్యవసర పరిస్థితి కాలంలో అప్పటికే కండిషన్ బెయిల్‌పై వున్న కా॥కోటయ్య రహస్య జీవితంలోకి వెళ్ళి 2001 వరకూ అజ్ఞాతంగానే పార్టీ ఉద్యమ, నిర్మాణ కృషి సాగించారు. 1977 దివిసీమ ఉప్పెన, తుపాను విలయాల సందర్భంలో ప్రజలకు కనీస తోడ్పాటునందించటంతోపాటు, ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా వారిని మిలిటెంటుగా కదిలించారు. 1983 నాటికి నల్గొండజిల్లాలో కరువు, లోవోల్టేజీ సమస్యలపై ఆందోళనోద్యమంలోకి వేలాదిమందిని కదిలించటానికి నాయకత్వం వహించారు. నీటిపారుదల రంగంపై విస్తృతంగా అధ్యయనంచేసి కా॥ కోటయ్య రాసిన వ్యాసాలు ఉద్యమకారులకు, మేధావులకు సైతం స్ఫూర్తిదాయకంగా వున్నాయి. ఈవిధంగా ముమ్మరంగా కార్యక్రమాలలో మునిగివున్న క్రమంలో పక్షవాతానికి గురవటం, రోడ్డు ప్రమాదానికి గురైనా, వాటినుండి కోలుకొని ఆయన పార్టీ కృషిలో నిమగ్నమయ్యారు.

1985-88 మధ్య కాలంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యత వహించిన కా॥ కోటయ్య, విప్లవోద్యమ ఐక్యతా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ 1992లో హైదరాబాద్ పార్టీ కార్యదర్శిగా వుంటూ విస్తృత కృషిసాగించారు. పార్టీ, ఉద్యమ అన్ని మలుపుల్లో గొప్ప సానుకూల పాత్రను నిర్వహించారు.

2001లో రైతుకూలీసంఘం(ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని బహిరంగ కార్యకలాపాలలో పాల్గొంటూ, పార్టీ రాష్ట్రకమిటి సభ్యునిగా, రాష్ట్ర నలుమూలలా విస్తృతంగా పర్యటించి సంఘశ్రేణులకు ఉత్తేజాన్ని అందించారు. కా॥ కోటయ్య భార్య అనారోగ్యంతో మరణించిన కొద్దికాలంలోనే పెద్దకుమారుడి హఠాన్మరణం ఆయనను మానసికంగా, శారీరకంగా కుంగదీసినా, అందునుండి బయటపడి ప్రజా, విప్లవ కార్యకలాపాలలో పాలుపంచుకున్నారు.

పార్టీ నాయకత్వంపై అచంచల విశ్వాసం, ప్రజలపట్ల గాఢమైన ప్రేమానురాగాలు, మార్క్సిస్టు సిద్ధాంతపరిజ్ఞానం, విస్తృత అధ్యయనం కా॥ కోటయ్యను శిఖర సమానుడిగా నిలిపాయి. ప్రజల, కార్యకర్తల సమస్యలను శ్రద్ధగా ఆలకించటం, నిరంతరం సూచనలు, సలహాలు ఇవ్వటం, అందరికీ అందుబాటులో వుండి స్పందిస్తూ చేదోడువాదోడుగా నిలవటం, మరోవైపు పార్టీ నాయకత్వాన్ని అనుసరిస్తూ ఐక్యతను దృఢపరుస్తూ నిలవటం ఆయన ప్రత్యేకత. **కామ్రేడ్ కోటయ్యకు అరుణారుణ జోహార్లు.**